జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 21, నవంబర్ 2025
www.prajajyothinews.com

# సున్నం చెరువులో హైడ్రా అధికారుల బీభత్సం

-మాకు న్యాయం చేయండి లేదా మేము ధర్నా నిర్వహిస్తాం ప్లాట్ల యజమానులు



వివరాలు 3లో..



## సీఎం రేవంత్ రెడ్డి చొరవతో బీజాపూర్...

# హైవే పనులు వేగవంతం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- 9 నెలల్లో బీజాపూర్ హైవే పనులు పూర్తి చేస్తాం
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- హైవే పై మరో ప్రమాదం జరగక ముందే పనులను వేగవంతం చేయండి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పనులు వేగవంతం అయ్యాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి అభివృద్ధి పనులపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షత వహించగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మ న్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... బీజాపూర్ హైవే పనులకు ఏడాదినర గడువు ఉన్న 9 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రోడ్డు కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి తో మాట్లాడి నాలుగు బ్యాచులుగా

వివరాలు 4లో..

# మార్కెట్ వ్యవస్థ విస్తరణకై రైతు బజార్ ఏర్పాటు

- రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులిచ్చేవరి పరిశీలన
- రైతులను వేధించే దళారీ వ్యవస్థను తగ్గించేలా కసరత్తు
- రైతులకు మేలు కలిగేలా మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టు ద్వారా కూరగాయల సాగును విస్తరించాలి

వివరాలు 4లో..



# అత్యంత వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారత సరకు రవాణా రంగం

- హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం (సీవోఎల్‌టీఈ) ప్రారంభ కార్యక్రమంలో జయంత్ చౌధరి
- ఈ సంస్థ ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు



వివరాలు 4లో..



# మా భూములు మాకు కావాలి

**కేశంపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి షాద్నగర్ ఇన్చార్జ్ సీమల రమేష్ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా

వివరాలు 8లో..

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత
- ఘనంగా రంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినీలతో భారీ ర్యాలీ

వివరాలు 7లో..



# లలిత పారాయణం సరస్వతి దేవి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన లలిత పారాయణం సరస్వతి దేవి పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సరస్వతి దేవి కృపకు పాత్రులయ్యారు .అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... సకల చరాచర సృష్టికి మూలం పరమాత్మ స్వరూపమేనని,అలాంటి పరమాత్మను మనసా వాచా కర్మనా త్రికరణ శుద్ధిగా పూజించాలన్నారు. అందులో భాగంగా మహావిష్ణువు,లలితాదేవి,పరమశివుడిని ఇలా వారి వారి అభీష్టాలకనుగునంగా పారాయణం చేస్తే మంచిదన్నారు. ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి వారంలో ఒక రోజైనా ఆలయానికి వెళ్లడం తమ ఇంట్లో భగవన్నామ స్మరణ, సహస్ర నామ స్తోత్రాలు పారాయణం చేయడం పుణ్యప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి, గుల్మోహర్ పార్క్ సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర స్వామి, స్వప్న,వీణ,రాణి,వాణి,స్వరూప,వక్ష్యాయిని, మాధవి, సునీత, మంజు,మంజు వాణి, బాలమణి,జె లలిత, పి పద్మావతి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆహారాన్ని రుచికరంగా సులభతరం చేసే కొత్త క్రాంప్టన్ అమియో ఎయిర్ ఫ్రైయర్లు




శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): ఎలాంటి అపరాధ భావన లేకుండా తినడం, రుచికరమైన క్రిస్పీ ఆహారం మధ్య ఏదో ఒక దా న్ని ఎంచుకునే రోజులు అధికారికంగా ముగిశాయి. వినియోగదారులు చాలా కాలంగా కఠినమైన ఎంపికను ఎదుర్కొన్నారు. ఆరోగ్యం కోసం రుచిని వదులుకోవడం లేదా ఆ పరిపూర్ణ క్రంచ్‌ను సాధించడానికి ఎక్కువ నూనెను ఉపయోగించడం. ఈ సవాలును గుర్తించి,గృహ వినూత్నతలలో భారతదేశ విశ్వసనీయ సంస్థ అయిన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమి టెడ్,అమియో ఎయిర్ ఫ్రైయర్ సిరీస్‌ను ప్రవేశపెట్టింది. ఇది ప్రతి ఆధునిక వంటగదికి ఆరోగ్యకరమైన ఎంపికలను సులభ తరం చేస్తుంది. క్రాంప్టన్ నమ్మకం,విశ్వసనీయత వారసత్వంపై నిర్మించబడిన కొత్త అమియో శ్రేణి ఈ రాజీకి దీర్ఘకాలిక పరి ష్కారాన్ని అందిస్తుంది, ప్రతి భోజనాన్ని ఆరోగ్యకరమైనదిగా, క్రిస్పీగా, సులభంగా తయారుచేసేదిగా చేస్తుంది. సంప్రదాయ డీప్-ఫ్రైయింగ్ పద్ధతుల్లో అధిక నూనె, కొవ్వు ఉండటమే కాకుండా తయారీ సమయం, వంటగది గందరగోళం కూడా గణనీయంగా పెరుగుతాయి. నేటి వేగవంతమైన ప్రపంచంలో,ఆరోగ్యం,సౌలభ్యం ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. మీరు మీ కుటుంబం కోసం వంట చేస్తున్నా లేదా పని తర్వాత త్వరగా భోజనం చేస్తున్నా, త్వరిత,పోషకమైన, రుచికరమైన భోజన అవసరాన్ని ఎప్పుడూ పెద్దదిగా భావించలేదు. ఈ సమస్యలను పరిష్కరించడానికి అమియో సిరీస్ రూపొందించబ డింది. నిజమైన పనితీరు, మనశ్శాంతిని అందించే ఉపకరణాన్ని అందిస్తుంది. అధునాతన గాలి ప్రసరణ సాంకేతికతను ఉప యోగించి, అమియో ఎయిర్ ఫ్రైయర్స్ వినియోగదారులు అపరాధ రహిత స్నాకింగ్ చేసేందుకు,రుచి, పోషకాలను నిలబెట్టుకుంటూనే సకుటుంబ భోజనాలను ఆస్వాదించడానికి అనుమతిస్తాయి – అన్నీ నిశ్శబ్దంగా పనిచేస్తూనే. క్రాంప్టన్ అమియో ఎయిర్ ఫ్రైయర్ సిరీస్ ముఖ్య లక్షణాలుఅమియో సిరీస్ ఆరోగ్యకరమైన, మరింత సమర్థవంతమైన వంట అనుభవానికి మద్దతు ఇచ్చే ఆవిష్కరణలతో నిండి ఉంది. కొత్త ఆవిష్కరణ గురించి క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ హెడ్ కేతన్ చౌదరి మాట్లాడుతూ,... తమ దైనందిన జీవితంలో ఆరోగ్యం, సౌలభ్యం రెండింటికీ ప్రాధాన్యతనిచ్చే నేటి వినియోగదారుల అవసరాలను తీర్చడానికి క్రాంప్టన్‌లో మేం నిరంతరం ఆవిష్కరణలు చేస్తున్నాం. అమియో సిరీస్ ఎయిర్ ఫ్రైయర్ ఆవిష్కరణ ఈ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. క్విక్ ఫ్రై టెక్నాలజీ, న్యూట్రిగార్డ్, సైలెంట్‌ప్రో టెక్నాలజీ వంటి అధునాతన ఫీచర్లతో, రాజీ లేకుండా ఆరోగ్యకరమైన వంటకు మద్దతు ఇచ్చే ఉత్పత్తిని మేం ప్రవేశపెట్టాం'క్రాంప్టన్ అమియో ఎయిర్ ఫ్రైయర్ సిరీస్ అన్ని ప్రధాన రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటుంది. ఆరోగ్యకరమైన, సమర్థవంతమైన జీవనశైలికి విలువనిచ్చే బిజీ కుటుంబాలు మరియు 25%-%40 సంవత్సరాల వయస్సు గల పని చేసే నిపుణుల కోసం రూపొందించబడిన ఈ శ్రేణి, సమయం ఆదా చేసే సౌలభ్యం, ఆరోగ్యకరమైన వంట సంపూర్ణ సమ తుల్య తను అందిస్తుంది. అధునాతన ఫీచర్లు, సాలిడ్ నిర్మాణ నాణ్యత, క్రాంప్టన్ విశ్వసనీయ ఇంజనీరింగ్‌తో, ఈ సిరీస్ త్వరిత, ఆరోగ్యకరమైన, నమ్మదగిన వంటకాలను నిర్ధారిస్తుంది.

# ఆలయాల వద్ద అన్నదానాలకై దాతలు సహకరించాలి జంపన ప్రతాప్

## - అన్నదానం నిర్వహిస్తున్న దాతలు.



బోయిన్ పల్లి, నవంబర్ 20. (ప్రజా జ్యోతి): న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం,చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద అమావాస్య పురస్కరించుకొని ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతు భావన కాలనికి చెందిన పి అనుజిత భర్త నర్సింహారావు జ్ఞాపకార్ధం అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కల్యాణ్,పుట్టి నర్సింహ, ప్రేమ్ ముదిరాజ్,రామరావు,కరణ్ సింగ్,శ్రీకాంత్,సాయిబాబా యాదవ్,మారుతీ గౌడ్,అరుణ్ యాదవ్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మక్త మహబూబ్ పేట్ రోడ్డు కు అడ్డంగా పెట్టిన రేకుల తొలగింపు

## - స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు





శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): మియాపూర్ డివిజన్ లోని మక్త మహబూబ్ పేట్ గ్రామం నుండి దీప్తి శ్రీ నగర్ కు వెళ్ళేదారిని ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి రోడ్డును కబ్జా చేసే మూసివేశాడని,ఆ మూసి వేసిన రోడ్డు ను తెరవాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ లోని పలు కాలని వాసులు గత కొన్ని రోజులుగా అన్ని శాఖల అధికారులను కోరుతూ వచ్చారు. రెండు మూడు సార్లు అధికారులు వచ్చి చూసి వెళ్ళారే తప్ప చర్యలు తీసుకోలేరు. మొన్న సోమవారం రోజు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. జోనల్ కార్యాలయం ముందు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే ఇంకా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంత దూరమైన వెళ్తామని పేర్కొన్నారు. అన్ని విషయాలు పరిశీలించిన సర్కిల్ అధికారులు బుధవారం రోజు టౌన్ ప్లానింగ్ అధికారీ రోహన్ జేసీబీతో రోడ్డుకు అడ్డంగా పెట్టిన రేకులను తొలగించాడు. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు ఇన్నాళ్ళకు అధికారులు స్పందించి రోడ్డు కు అడ్డుగా పెట్టిన రేకులను,కంటైనర్ ను తొలిగించడం పట్ల పలు కాలని వాసులు జి హెచ్ ఎం సి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ..!



నందిగామ, నవంబర్ 20(ప్రజాజ్యోతి): నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. నందిగామ మండల పరిధిలోని జంగోని గూడ గ్రామానికి చెందిన శేఖర్ యాదవ్ అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపిటిసి కుమార్ గౌడ్, అశోక్ గురుస్వామి, హరి జీవన్ స్వామి, మాదారం నరసింహా గౌడ్ స్వామి, కృష్ణ, రాజ్ కుమార్, జంగయ్య గురుస్వామి, సుదర్శన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ పద్మారావు గౌడ్ ఆదేశాలు



సికింద్రాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :మారేడుపల్లి నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అస్మతుల్లా ఖాన్ గురువారం సితాఫలమండీలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాల యంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ సేవలను ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉంచాలని సూచించారు. పేదల సమస్యలను వెంటనే పరిష్కరించడంలో ఎలాంటి ఆలస్యం చేయకూడదన్నారు. ఏ విధమైన వత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీగా ప్రజాసేవ చేయాలని అస్మతుల్లా ఖాన్‌కు సూచించారు. పేద ప్రజలకు సహాయకారిగా, పారదర్శకంగా సేవలు అందించాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# సదా మీ సేవలో అంటూ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అల్లాపూర్ లో పాదయాత్ర


**కూకట్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడానికి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సదా మీ సేవలో ఉంటాను అంటూ టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి మీ సమస్యలు తెలియ జేయండని, పరిష్కార చర్యలు చేపడతాం అని మీ కోసం బండి రమేష్ మీ ముందుకు వస్తున్నానని పేర్కొంటు గురువారం అల్లాపూర్ డివిజన్ లోని సద్దాఫ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ పలు బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు నీరు, పారిశుధ్యం, విద్యుత్, ఏదయిన వేధింపులు, గంజాయి అరికట్టడం, లా అండ్ ఆర్డర్ సమస్యలు, భూకబ్జాలు, వంటి ముఖ్యమైన సేవలలో సమస్యలను పరిష్కరించడానికి పాదయాత్ర చేస్తు ఇంటింటికి తిరుగుతు సమస్యలు తెలుసుకుంటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు ప్రజాసంక్షేమ పథకాలను ప్రచారం చేస్తు ప్రజల సంక్షేమ కోసం తెలంగాణ లోని ప్రతి కుటుంబానికి, అన్నివర్గాలకు, లబ్ధిపొందేల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. కాలనీల్లో సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రజల బాధలు వింటూ, తక్షణ పరిష్కార చర్యలు తీసుకుంటానని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, జమీర్, షఫీ, లక్ష్మణ్, మోయిజ్, విట్టల్ రెడ్డి, బర్కతలి, ఇలియాజ్, అద్దు, సాజన్, ఇస్మాయిల్, ఖాజా, నజీర్, ముస్తఫా, షహేన్షా, మస్తాన్ రెడ్డి, అబ్దుల్లా, కనకయ్య, కాలనీవాసులు, నేతలు, కార్యకర్తలు హాజరై మద్దతు తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గురువారం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో నియోజకవర్గంలో ని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ నేరుగా చెక్కులు అందజేసి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా జరిగితే అక్కడ ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి ప్రభుత్వం, ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధులు, తదితర శాఖల మంత్రుల ఫొటోలు, అలాగే ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారుల పైన ఉందని, అది రాజ్యాంగ పరమైన సూచిక అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామి, జమీర్, రాజు, శివ చౌదరి, సంధ్య రజిత తదితరులు పాల్గొన్నారు.



# జల మండలి ఎండీని కలిసిన టీజీవో నాయకులు



**శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ను గురువారం టీజీవో హైదరాబాద్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఆయన ఛాంబర్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్, సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ లు గురువారం కలిసి జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ కోశాధికారి రమణ, సరస్వతి, టీజీవో జలమండలి శాఖ కార్యదర్శి చంద్ర జ్యోతి, పేరయ్య, లీగల్ మెట్రాలజీ శాఖ, మల్లికార్జున్ రెడ్డి, వర్క్స్ ఆడిట్ శాఖ ఈసీ సభ్యులు టీజీవో ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా కనకదుర్గ ఆలయంలో హోమం.



**బోయినపల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** అమావాస్యను పురస్కరించుకుని బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా సత్యనారాయణ ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించగా అనంతరం భక్తులకు అన్నదానం అందించారు. ప్రతి అమావాస్యకు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని, భక్తుల సుఖశాంతుల కోసం ఈ సేవ చేస్తున్నామని సత్యనారాయణ తెలిపారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**- జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్**

**- కౌకుంట్ల గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన**



**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాష్ అన్నారు. గురువారం చేవెళ్ళ మండలం కౌకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ పాల్గొని మాట్లాడుతూ... 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుంది కావున, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జరిపితే 1లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందన్నారు. బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గ్రామ స్థాయిలోని అధికారులు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని చెప్పారు. సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాల్య వివాహం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సున్నం చెరువులో హైడ్రా అధికారుల బీభత్సం

### -మాకు న్యాయం చేయండి లేదా మేము ధర్నా నిర్వహిస్తాం ప్లాట్ల యజమానులు



**శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో సున్నం చెరువులో 76 ప్లాట్ల యజమానుల రోదన. మారుతి హిల్స్ కాలనీ నివాసితులు హైడ్రా అక్రమ చర్యలను ఆపించి చట్టబద్ధమైన ప్లాట్ యజమానులకు వారి హక్కులను రక్షించవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని వారు విజ్ఞప్తి చేశారు. మారుతి హిల్స్ కాలనీ నివాసితులు గుట్టల బేగంపేట్ గ్రామం శేరిలింగంపల్లి మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రైవేట్ పట్టా భూముల అసలు యజమానులం మేము అని వారు కోర్టులో పిటీషన్ వేసి కొట్లాడుతున్నారు. అట్టి భూమి కోర్టులో ఉండగా హైడ్రా అధికారులు వచ్చి బుల్డోజర్లు టిప్పర్లతో పెట్టి చదును చేయడం తగదని వారు తెలిపారు. స్పష్టమైన హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ హైడ్రా అధికారులు చట్ట విరుద్ధంగా చర్యలు వల్ల 200 మధ్యతరగతి కుటుంబాలు ముఖ్యంగా 70, 80, ఏళ్ల వద్దులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. అట్టి ప్లాట్లను 1990 -1992 లో జస్టిస్ ఆవుల సాంబశివరావు, ఇతరుల నుండి సైట్ సమాఖ్య సర్వే నంబర్ 12%ఎ%13 లోని పట్ట భూములను చట్టబద్ధంగా కొనుగోలు చేసి ప్లాట్లను విక్రయించారు. 1992 లో కూడా లేఅవుట్ ఆమోదము కూడా తెలిపింది. 1998 లో ఫైనల్ నోటిఫికేషన్ రద్దు అయింది అంటే హుడాకి ఈ భూములపై ఎటువంటి హక్కు లేదని ధ్రువీకరించబడినా పత్రాలు కూడా మా దగ్గర ఉన్నాయని బాధితులు తెలిపారు. ప్లాట్ల యజమానులు తెలిపిన వివరాల ప్రకారం... సైట్ భూములు సర్వేనెంబర్ 12%ఎ%13 సున్నం చెరువు ఎఫ్ టి ఎల్ గా చూపించారు. సున్నం చెరువు సర్వే నంబర్ 30 అల్లాపూర్ విలేజ్ కూకట్పల్లి మండలంలో ఉంది అని వారు తెలిపారు. సున్నం చెరువు మొత్తం పరిమాణం 15 ఎకరాల 25 గుంటలు మాత్రమే సైట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం 80 ఫీట్లు రహదారికి వదిలారు రెండు ఎకరాల గ్రీన్ బెల్ట్ క ఇచ్చారు అని ప్లాట్లు యజమానులు తెలిపారు. ఇన్ని వివరాలు ఉండగా హైడ్రా అధికారులు హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి అనధికారంగా ఫెన్సింగ్ వేసి టిప్పర్లు బుల్డోజర్లతో రాత్రింబవళ్లు చేదును చేస్తున్నారని అలా ఎందుకు చేస్తున్నారో అని అడిగగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫోన్లు పగలగొడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి పర్యవేక్షించి మాకు న్యాయం చేయాలి అని వారు తెలిపారు లేని పక్షంలో మేము ధర్నా కు దిగుతామని కూడా వాళ్ళు హెచ్చరించారు.



# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న హై-సిటీ ప్రాజెక్ట్స్ పనులు ఎస్ ఎన్ డి పి విభాగంలో జరుగుతున్న నాలల విస్తరణ పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డీసీ ప్రశాంతి,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హై-సిటీ ప్రాజెక్ట్స్ విభాగం అధికారులు ఎస్ఎన్ డిపి విభాగం అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రూ. 1606 కోట్ల నిధులు కేటాయించారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ,నా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని టి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికై రూ. 1606 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని,హర్షం వ్యక్తం చేయాడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామి నియోజవర్గంగా తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రాజెక్ట్స్ విభాగం అధికారులు పనులు త్వరితగతిన చేపట్టాలని ,పనులలో వేగం పెంచి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని, ఫ్లై ఓవర్లు,అండర్ పాస్ లు,రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు తెలియచేశారు. నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది .నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రాజెక్ట్స్ విభాగం అధికారులు ఈఈ నామ్యా డిఈ హరీష్ బాబు, ఎస్ ఎన్ డి పి విభాగం అధికారులు ఈఈ శ్రీనాథ్ రెడ్డి,డి ఈ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారత సరకు రవాణా రంగం

**-హైదరాబాద్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం (సీవోఎల్‌టీఈ) ప్రారంభ కార్యక్రమంలో జయంత్ చౌధరి**

**-ఈ సంస్థ ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు**



**శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** జాతీయ లాజిస్టిక్స్ విధానం, పీఎం గతిశక్తి, బహుళ విధ మౌలికవసతుల్లో అపూర్వమైన పెట్టుబడులతో భారీ వృద్ధిని సాధించే దశాబ్దంలోకి భారతీయ సరకు రవాణా రంగం అడుగు పెడుతోంది. కానీ, ఆధునిక శ్రామిక శక్తిని, భవిష్యత్తు అవసరాలకు తగిన వ్యవస్థలను మనం తయారుచేసినప్పుడు మాత్రమే ఈ మార్పు కొనసాగుతుంది అని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక రంగం (ఎంఎస్‌డీఈ) సహాయ మంత్రి (స్వతంత్ర), విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్ఎస్‌టీఐ క్యాంపస్‌లో లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ప్రసంగించారు. భారతీయ సరకు రవాణా రంగంలో సాంకేతిక ఆధారిత నైపుణ్యాభివృద్ధిలో కీలకమైన దశను ఈ కార్యక్రమం సూచిస్తుంది. లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (ఎల్ఎస్‌సీ) సహకారంతో రెడింగ్టన్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగమైన రెడింగ్టన్ ఫౌండేషన్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. చెన్నైలో 2024 జనవరిలో ప్రారంభమై.. ఆధునికమైన,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉన్న సరకు రవాణా నైపుణ్యాలకు ప్రామాణికంగా నిలిచిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం విజయవంతమైన అనంతరం హైదరాబాద్ లో దీనిని ఏర్పాటు చేశారు. అత్యాధునికమైన ఏఆర్/వీర్ విధానాలు,ఇండస్ట్రీ-గ్రేడ్ సిమ్యులేటర్లు,విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో నిరుద్యోగ యువతకు, ఉద్యోగులకు గతేడాదిగా చెన్నై కేంద్రం నైపుణ్య శిక్షణ ఇస్తోంది. ఈ శిక్షణ విధానం వల్ల కలిగే అధిక ప్రభావాన్ని, దాని ఉపయోగాన్ని ఈ కేంద్రం సాధించిన ఫలితాలు వివరించాయి. దీంతో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న లాజిస్టిక్స్ కేంద్రాల్లో ఒకటైన హైదరాబాద్‌లో దీని ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. భారతీయ సరకు రవాణా రంగంలో ఉద్యోగాలను సాంకేతిక ఆధారిత శిక్షణ ఎలా మార్చగలదో చెన్నైలోని లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం చూపించింది. దీనికి లభించిన గొప్ప స్పందన,బలమైన పారిశ్రామిక సహకారాన్నీ,మెరుగైన ఉద్యోగ సన్నద్ధతను చూసిన అనంతరం దేశవ్యాప్తంగా ఈ శిక్షణను విస్తరించగలమనే మా విశ్వాసం మరింత బలపడింది. లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా అంతర్జాతీయ స్థాయి సిమ్యులేటర్లు, డిజిటల్ శిక్షణ పరికరాలు,పరిశ్రమ ఆధారిత శిక్షణను హైదరాబాద్‌కు తీసుకొస్తున్నాం. వేగంగా రూపాంతరం చెందుతున్న, సాంకేతిక ఆధారిత సరకు రవాణా రంగం అవసరాలను తీర్చగలిగే, భారత ఆర్థిక పురోగతికి అర్థవంతంగా సహకరించే భవిష్యత్తు అవసరాలకు తగిన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యం అని రెడింగ్టన్ లిమిటెడ్ సంస్థ అంతర్జాతీయ చీఫ్ సస్టైయినబిలిటీ ఆఫీసర్ ఆర్ వెంకటేష్ అన్నారు. దేశవ్యాప్తంగా సరకు రవాణా,సరఫరా వ్యవస్థ నిర్వహణలో నైపుణ్యాలను బలోపేతం చేయడంపై ఎంఎస్‌డీఈకి ఉన్న నిబద్ధతను హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ నైపుణ్య శిక్షణ కేంద్రం స్పష్టం చేస్తుంది.



# ఆర్థిక ఫలితాలు విడుదల చేసిన గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్

**హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :** ఫాబ్రిక్స్, డెనిమ్, గృహ వస్త్రాల తయారీలో అగ్రగామిగా ఉన్న గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్(ఇండియా) లిమిటెడ్ సెప్టెంబర్-25తో ముగిసిన త్రైమాసికం, అర్ధ సంవత్సరానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భావిక్ పారిఖ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాల ద్వారా సంస్థ బలమైన కార్యాచరణ పనితీరు, స్థిరమైన వ్యాపార ఊపును ప్రదర్శిస్తుందని తెలిపారు. తమ బలమైన ఆర్థిక పనితీరు కార్యాచరణ సామర్థ్యం, మార్కెట్ విస్తరణపై కంపెనీ దృష్టిని ప్రదర్శిస్తుందని తెలిపారు. ఖర్చు ఒత్తిళ్లు ఉన్నప్పటికీ తాము ప్రధాన ఉత్పత్తి విభాగాలలో ఆరోగ్యకరమైన లాభదాయకత, ఆదాయ వృద్ధిని అందించామని తెలిపారు. డిమాండ్ పరిస్థితులు మెరుగు పడటంతో రాబోయే త్రైమాసికాలలో వృద్ధి పథాన్ని కొనసాగిస్థామని తెలిపారు.

# అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-టీఎస్ టీసీఈఏ అధ్యక్షుడు ఆయనేని సంతోష్ కుమార్**

**-జె.ఎన్.టి.యు.హెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావుకు వినతి**



**హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :** నిబంధనల ప్రకారం అధ్యాపకులకు ఇవ్వాల్సిన సర్టిఫికిట్స్, జీతం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జె. ఎన్. టి. యు. హెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావును గురువారం కలసి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ స్కూల్స్, టెక్నీకల్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) అధ్యక్షుడు ఆయనేని సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అధ్యాపకులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇదే సమయంలో అధ్యాపకుల వయస్సు 60 ఏళ్ల నుంచి 65 ఏండ్లకు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రధానంగా కొన్ని కళాశాలలో జీతాలు చెల్లించడం లేదని అన్నారు. అందులో భాగంగా మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో అధ్యాపకులకు సరియైన జీతాలు చెల్లించడం లేదన్నారు. అధ్యాపకులు మూడు నెలల ముందస్తు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. సర్టిఫికెట్స్ పెట్టుకోవడం ఒక నేరం అని, అది పెట్టుకొని ఇవ్వకుండా అధ్యాపకులను ఇబ్బంది పెట్టే విధంగా చూస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారంగా జీతాలు చెల్లించడం లేదని వారు వాపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.


# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలుసుకున్న చిలుకా మధుసూదన్



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 20 (ప్రజాజ్యోతి)** ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికలలో ఓటర్ల తీర్పు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నవీన్ యాదవ్ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు అంజయ్య, గణేష్ నాయక్, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, నవ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామియే.శరణం అయ్యప్ప

## హరిహర సుతుడు, ఆనంద చిత్తుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి





**కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బొర్రా చందు ముదిరాజ్ (గురు స్వామి )మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ నాగార్జున ఆచార్యులు ( లాలు స్వామి) కరకములములచే నిర్వహించిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ" ఆ హరిహర సుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ శ్రీ ధర్మ శాత్ర దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, ఆవుల పావని జగన్ యాదవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణుల పోరాటానికి అండగా ఉంటా: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి "విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తి" ని కాపాడాలంటూ అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిన పరిస్తితితో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, నాయి బ్రాహ్మణ సోదరులు సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయీ చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్.



**బోయిన్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** అమావాస్యను పురస్కరించుకుని హాస్మత్‌పేట్ మెయిన్ రోడ్, లైన్స్ టౌన్ కాలనీ పోచమ్మ ఆలయం లో ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవను గురువారం నిర్వహించారు. గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఈ సేవ కార్యక్రమానికి ప్రజలు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అమావాస్య రోజు సేవ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో శుభఫలితాలు అన్నారు. అన్నదానాన్ని నిర్వహిస్తున్న సభ్యులు మక్కల మహేష్, మోహన్ ముదిరాజ్, శ్యామ్, శ్రీనివాస్ గౌడ్, ఎం. శ్రీకాంత్, వి. కృష్ణ, డాక్టర్ అక్షయ్, ప్రకాశ్, శ్రవణ్, విశాల్, సూర్య , బుర్రి యాదగిరి, మోహన్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆస్పత్రిలో 7 ఏళ్ల బాలుడికి ల్యాపరోస్కోపిక్ స్ప్లీనెక్టమీ విజయవంతం

**సికింద్రాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** గాంధీ ఆస్పత్రిలో తొలిసారిగా కేవలం 7 ఏళ్ల బాలుడికి ల్యాపరోస్కోపిక్ విధానంలో ప్లీహము తొలగించే శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగం ప్రొఫెసర్, హెచ్ఓడీ డాక్టర్ నాగార్జున నాయకత్వంలో ఈ అరుదైన శస్త్రచికిత్స పూర్తయింది. అకినేపల్లి గ్రామానికి చెందిన అఖిల్ అనే బాలుడు పుట్టుకతో వచ్చే రక్తవ్యాధి హెరిడిటరీ స్ఫెరోసైటోసిస్‌తో బాధపడుతున్నాడు. మూడు నెలల వయసు నుంచే ప్లీహము పెరగడం, పసుపురోగం, తీవ్రమైన రక్తహీనత వంటి సమస్యలతో ప్రతి వారం రక్త మార్పిడి అవసరం అయ్యేది. ల్యాపరోస్కోపిక్ స్ప్లీనెక్టమీ చాలా క్లిష్టమైన శస్త్రచికిత్సగా భావించబడుతుంది. రక్తస్రావం ప్రమాదం అధికంగా ఉండడం, మధ్యలో ఓపెన్ సర్జరీకి మార్చాల్సిన పరిస్థితులు రావడం, ఖర్చులు ఎక్కువగా ఉండడం వంటి కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో కూడా ఇది అరుదుగా చేస్తారు. అయితే గాంధీ ఆస్పత్రి వైద్యులు ఈ శస్త్రచికిత్సను పూర్తిగా ఉచితంగా విజయవంతంగా చేపట్టారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ పవన్ రావు, డాక్టర్ అశ్రిత్ రెడ్డి, డాక్టర్ హర్ష, డాక్టర్ సాజిద్ పాల్గొన్నారు. అనస్తీషియా విభాగం నుంచి ప్రొఫెసర్ డాక్టర్ అవ్వుల మురళి, డాక్టర్ బబిత



కీలక సహకారం అందించారు. శస్త్రచికిత్స విజయవంతం కావడానికి ఓటీ సిబ్బంది సిస్టర్ అరుణ, వార్డు సిబ్బంది సిస్టర్ సువర్ణ సేవలు అందించారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మద్దతు అందించారు. వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా అత్యాధునిక, క్లిష్టమైన శస్త్రచికిత్సలు చేయడానికి గాంధీ ఆస్పత్రి పూర్తిగా సిద్ధంగా ఉంది. పేద, వెనుకబడిన పిల్లలకు కూడా ప్రపంచ స్థాయి చికిత్స అందించడం మా లక్ష్యం" అని తెలిపారు.

# ప్రజల కోసం పోరాడింది, పోరాడేది సిపిఐ పార్టీనే

## -సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత నేడు వివిధ జిల్లాలను ముగించుకొని జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్ కి రావడం జరిగింది. ఈ జాతకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుడ్ల ఖాద్రి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్ర ప్రసాద్ లు పాల్గొనగా సిపిఐ పార్టీ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్లలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్య పద్మ గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా శుద్ధ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కోసం రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలను లక్షలాదిమంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇండ్లు స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహించుతూ నేటికీ 100 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రత్యామ్నాయమని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గుబురు గుట్ట గిరి నగర్ మగ్దుమ్ నగర్ భగత్ సింగ్ మార్క్ రావి నారాయణరెడ్డి నగర్ లెనిన్ నగర్ శ్రీనివాస్ నగర్ లాంటి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక సిపిఐ నాయకత్వానికి ఉందని అదేవిధంగా దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచి కుత్బుల్లాపూర్ లో పేద ప్రజల కోసం పోరాటం చేసినటువంటి అసెంబ్లీ సీసాలు అయినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అదేవిధంగా నేడు ప్రజలు కావలసినటువంటి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తి దావకాన, భవనిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని కావున ప్రజలు దీన్ని గుర్తించి రాబోవు రోజుల్లో సిపిఐ నీ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్ ,శ్రీనివాస్, సీనియర్ నాయకులు యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి,సదానంద్, సహదేవ రెడ్డి,వెంకటేష్, దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి,నరసయ్య ,వీరస్వామి, సామెల్,కీర్తి ,శ్రీనివాస్ ,చారి ,వెంకటాచారి, బాలరాజు , ఇమామ్,జార్జ్, బక్కరి మల్లేష్ కే శ్రీనివాస్ మహేందర్ కనకయ్య చంద్రకాంత్ అల్లాతో పాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నార ఈ జాతాకు సిపిఎం మండల కార్యదర్శి కే లక్ష్మణ్ నేతృత్వంలో సిపిఎం మరియు సిఐటి నాయకులు స్వాగతం పలికి శాలువలతో సత్కరించడం జరిగింది

# మున్సిపల్ కార్మికుల పై సూపర్వేజరులు పెత్తనం అరికట్టాలి

## -ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే సిబ్బందిని, కార్మికులను కొంత మంది సూపర్వేజర్లు ఇబ్బందులకు గురించేస్తున్నారు అన్న విషయం తమ దృష్టికి వచ్చింది అన్ని అందుకే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ, శానిటైజర్ ఇంచార్జ్ జయ్ రాజ్ కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతు గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మూడు గ్రామాలుగా ఉండేది అని అప్పుడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులు పని చేసే వారు అన్ని వారికీ ఆ గ్రామపంచాయితీ జీతాలు ఇచ్చేది అన్ని గుర్తు చేశారు. అప్పుడు కార్మికులకు ఇలాంటి కష్టం వచ్చిన కార్మిక సంఘం పేర్లు ఏదైనా బాచుపల్లి, ప్రగతినగర్లో చల్ల. సుధీర్ రెడ్డి, నిజాంపేట్ ఆశి. యాదయ్య, నాయకత్వం వహించేది. అన్ని అన్నారు. వారి నాయకత్వంలో కార్మికులు సిబ్బంది పని చేసే వారు అన్ని అన్నారు. ఇప్పుడు ఉమ్మడి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు అయినా తరువాత కొంత మంది స్వార్థం రాజకీయాల కోసం అనేక విధాలుగా కార్మికులకు, సూపర్వేజర్లు, వార్డు ఆఫీర్సలు ఇబ్బంది చేస్తున్నారు. అన్ని అన్నారు. నేటికీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందరిని కలుపుకొని అనేక



పోరాటాలు నిర్వహిస్తున్నాము అన్ని అందుకే కార్మికలకు ఇబ్బంది. కల్పించే సూపర్వేజర్లను, ఇతరులను బదిలీ చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ వ్యవస్థ విస్తరణకై రైతు బజార్ ఏర్పాటు

- రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులిచ్చే వరి పరిశీలన
- రైతులను వేధించే దళారీ వ్యవస్థను తగ్గించేలా కసరత్తు
- రైతులకు మేలు కలిగేలా మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టు ద్వారా కూరగాయల సాగును విస్తరించాలి





**యాచారం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ సమన్వయంతో కమిషన్ సభ్యులు, వ్యవసాయ అధికారులతో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చౌదర్పల్లిలోని డ్రిప్ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఇచ్చే రైతు కాసిమల్ల వెంకటరాములు వరి పంటను కోదండ రెడ్డి పరిశీలించారు. అనంతరం యాచారం రైతు వేదికలో అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలో కోదండ రెడ్డి మాట్లాడారు. మండలంలోని రైతులంతా కూరగాయల సాగుకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు అనుగుణంగా ఈ ప్రాంతంలో మార్కెట్ వ్యవస్థ మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మార్కెట్ వ్యవస్థను విస్తరించడం ద్వారా రైతులకు లాభం చేకూరనున్నట్లు చెప్పారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా త్వరలోనే రైతు బజార్ ఏర్పాటు ప్రక్రియను అందుబాటులోకి తెచ్చేలా ప్రయత్నిస్తున్నామని అన్నారు. రైతులను ప్రధానంగా వేధించే దళారీ వ్యవస్థను తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో రైతులకు మేలు కలిగేలా మార్కెట్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. పైలెట్ ప్రాజెక్టు ద్వారా కూరగాయల సాగును విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు కెవి ఎన్ రెడ్డి, మరికంటి భవాని, గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి డీ.ఉష, జిల్లా ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్, ఏడీఏ సుజాత, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, ఇబ్రహీంపట్నం, యాచారం మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతో బీజాపూర్ హైవే పనులు వేగవంతం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- 9 నెలల్లో బీజాపూర్ హైవే పనులు పూర్తి చేస్తాం
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- హైవేపై మరో ప్రమాదం జరగక ముందే పనులను వేగవంతం చేయండి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పనులు వేగవంతం అయ్యాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి అభివృద్ధి పనులపై మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షత వహించగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... బీజాపూర్ హైవే పనులకు ఏడాదినర గడువు ఉన్న 9 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రోడ్డు కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి తో మాట్లాడి నాలుగు బ్యాచులుగా పనులు చేయిస్తున్నామని వెల్లడించారు. తాము మన్మోహన్ సింగ్ ప్రధానిగా రోశయ్య సిఎం గా ఉన్నప్పుడే అప్పటి కేంద్ర మంత్రి ఆస్కార్ పెర్నాండేజ్ కి ఈ రోడ్డు గురించి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. అప్పుడే ఈ రోడ్డు జాతీయ రహదారిగా టెక్నికల్ శాంక్షన్ కూడా అప్పుడే వచ్చిందని చెప్పారు. తర్వాత ఇక్కడ ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీజాపూర్ హైవే రోడ్డును పట్టించుకోలేదని విమర్శించారు. బీజాపూర్ హైవే ప్రమాదాలకు గత ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. 2017లో హైవే మంజూరు చేసిన ఎన్జీటీలో కేసు ఎత్తి వేయించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తాను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ రాజు ఎన్ హెచ్ ఏ ఐ అధికారి నాగేశ్వరరావు సమక్షంలో పర్యావరణ వేతలతో చర్చలు జరిపి కేసు విత్ డ్రాకు ఒప్పించామని చెప్పారు. కేవలం 130 చెట్లు ట్రాన్స్ లొకేట్ చేసేలా ప్లాన్ రెడీ చేసి ఎన్జీటిలో జాయింట్ మెమొరండం సమర్పించి గత అక్టోబర్ 31 న కేసు విత్ డ్రా చేయించామన్నారు. అదే రోజు సీఎం ఆదేశాలతో పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును గత ప్రభుత్వం రద్దుచేసి జిల్లాకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని జిల్లాకు సాగునీరు తెస్తామని వెల్లడించారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూబీజాపూర్ జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. నవంబర్ 3 న మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలో 19 మంది చనిపోవడం దురదృష్టకరమని, అందులో తమ నియోజకవర్గ ప్రజలే 13 మంది ఉన్నారని గుర్తు చేశారు. బస్సు ప్రమాద ఘటనలో చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం బాసటగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే ఏడు లక్షలు గాయపడ్డ వారికి రెండు లక్షల ఎక్స్గ్రేషియా అందించామని వెల్లడించారు. హైవేపై మరో ప్రమాదం జరగకముందే రోడ్డుపనులు పూర్తి చేయాలన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ..బీజాపూర్ హైవే రహదారి పనులను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నామని పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కు సూచించామన్నారు. 9 నెలల్లో పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. మొయినాబాద్ చేవెళ్లలో బైపాస్ తో పాటు 46 కిలోమీటర్ల పొడుగునా చిలుకూరు సురంగల్ కనకమామిడి తోల్కట్ట ముడిమ్యాల, దామరగిద్ద మీర్జాగూడ, చిట్టెంపల్లి సహా 15 అండర్ పాసులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బీజాపూర్ రహదారికి అనుకుని రెండు వైపులా ఉన్న గ్రామాలకు సర్వీస్ రోడ్డు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా లైటింగ్ వ్యవస్థ ఉంటుందని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బీజాపూర్ జాతీయ రహదారి పనులకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని ఎన్జీటీలో కేసు విత్ డ్రా జరిగిందని పనులు త్వరతగతిగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీజాపూర్ రహదారి పూర్తయితే వికారాబాద్ పరిగి కొడంగల్ ప్రాంతాలు మరింతగా అభివృద్ధి చెందుతాయన్నారు. బీజాపూర్ హైవే పై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. నేషనల్ హైవే అధికారులు కాంట్రాక్టర్లు పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, జనార్ధన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, శంకర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, జహంగీర్, భీమయ్య, మోహన్ రెడ్డి, పడాల ప్రభాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, నరేందర్ గౌడ్, రవీందర్, ఎండి ఖదీర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, ముడిమ్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మల్లేష్, మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద మురుగు పరుగు





**బోయిన్ పల్లి నవంబర్ 20. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి సెంటర్ పాయింట్ లోగల మారేడ్ పల్లి, బోయినపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఓ దాబా నిర్వాహకం వలన తీవ్ర దుర్గంధం వెదజల్లుతు మురుగునీరు రోడ్డుపై పారుతుంది. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ జామ్ అయి మురుకు మురికి నీళ్లు,వ్యర్థాలు రోడ్డుపై పారుతు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అదేవిధంగా రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా కంటోన్మెంట్ బోర్డు అధికారులే కాకుండా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు,నాయకులు ప్రయాణం కొనసాగిస్తుంటారు. డ్రైనేజీ దుర్గంధం వెదజల్లుతున్నప్పటికీ అధికారులు ,నాయకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా డ్రైనేజీ నుండి మురికి నీళ్లు రోడ్డుపై పారుతున్న విషయం బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో వారికి సంబంధిత దాబా హొటల్ కి చీకటి ఒప్పందాలు ఏమైనా సంబంధాలు ఉన్నాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి డ్రైనేజీ నుండి దుర్గంధం వెదజల్లుతు పారుతున్న మురికి నీటి పారుదలను అరికట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాలనీ అభివృద్ధికి సహకరించండి గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ చంపాపేట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని వంగ మధుసూదన్ రెడ్డి ని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి ముత్యాలు గంట శేఖర్ రెడ్డి మరియు చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్.



**బోయిన్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్.ఐ నాగమణి, ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం చేపట్టిన ఈ పథకాలు అనేక కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బుర్రి యాదగిరి, వీరేష్ ముదిరాజ్, అజీమ్, మోహన్, మహేష్, సాయి, విశాల్, శివ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏవోలకు అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన

### -డీఎంహెచ్వో ఏవో మహమ్మద్ షఫీద్దీన్



**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):** కొత్తగా కొలువులోకి చేరనున్న ఏవోలకు డిఎంహెచ్వో ఏవో మొహమ్మద్ షఫీద్దీన్ గురువారం వైద్య ఆరోగ్యశాఖ నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రూప్–1లో మల్టీజోన్–1,మల్టీజోన్ –2లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను తెలసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ, గ్రామీణ వైద్యశాలలు ఉంటాయని, పరిపాలన నిర్మాణంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిగా (డీఎంహెచ్) ఉంటారని, ఆయన ఆధ్వర్యంలో పరిపాలన వ్యవహారాలు జరుగుతాయని ఏవో వివరించారు. వైద్యులు, నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ బెక్నీషియన్లు, మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (ఎంపి హెచ్ఎ), ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు వివిధ స్థాయిలో పనిచేస్తారని తెలిపారు. పల్స్ పోలియో, నూత శిశు సంరక్షణ, అంటువ్యాధుల నియంత్రణ వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో అడ్మినిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ, వైద్యశాఖలో కొనసాగే వివిధ విభాగలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మైలార్ దేవరంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీవీంహెచ్వో అకౌంట్ ఆఫీసర్ ఎన్హెచ్ఎం నాగరాజు, సూపరిండెంబ్ ఈశ్వర్, రాష్ట్ర అసిసిస్టెంచ్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, ఆఫీస్ సూపరిండెంచ్ విష్ణువర్ధన్రెడ్డి, సీనియర్ అసిస్టెంబ్ నవీన్ పాల్గొన్నారు.

## శిల్పారామములో గాంధీ శిల్ప బజార్ హస్తకళలు నృత్యప్రదర్శన



**శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)**: మాదాపూర్ శిల్పారామం లో ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్,మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి సంయుక్త నిర్వహణ లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళల ఉత్సవ్ మహిళలనుండి అనూహ్య స్పందన వస్తుంది. ఎంబ్రాయిడరీ డ్రెస్ మెటీరియల్స్,అద్దకం చీరలు. మెటల్ క్రాఫ్ట్,బ్రాస్ మెటల్,చికెంకారి వర్క్ డ్రెస్ మెటీరియల్స్, మొదలైనవి ఎన్నో సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. గురువారం తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జి జస్టిస్ ఈవి వేణుగోపాల్,వారి సతీమణి డాక్టర్ ఈ వి శ్రీదేవి శిల్పారామం కి విచ్చేసి గాంధీ శిల్ప బజార్ లో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులను చూసి వారిని అడిగి తెలుసుకున్నారు, కొనుగోలు చేసారు. హస్తకళాకారులను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన అధికారులను అభినందిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీనివాసరఘు సహకరించారు,గురువారంసాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ మద్దాలి ఉష గాయత్రీ శిష్య బృందం ఝేమ్ ఝేమ్, నమశ్శివాయతే,శృంగారలహరి,శివ పంచాక్షరీ, చంద్రశేఖరాష్టకం, కాలభైరవాష్టకం,మీనాక్షి పంచరత్న,జయ జయ వైష్ణవి దుర్గే, లింగాష్టకం అంశాలను కుమారి నీరజ,లక్ష్మి శ్రీ, అర్చన, వైష్ణవి,ఉజ్వల,లక్ష్మి వాత్సల్య, దీపికా లు ప్రదర్శించి మెప్పించారు.



# వంద పడకల ఆసుపత్రి కోసం బిజెపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

### - ఎమ్మెల్యేను నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటాం
### - సెటిల్మెంట్లపై ఉన్న శ్రద్ధ పాలనపై ఉంటే వంద పడకల నిర్మాణం పూర్తయ్యేది
### చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం




**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రారంభించాలనే డిమాండ్ చేస్తూ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, యువ నేత డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్పల్లి చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో 100 పడకల ఆసుపత్రులు పూర్తి అయ్యాయని కేవలం చేవెళ్ల అసెంబ్లీ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి భూమి పూజ కూడా నోచుకోలేదని మండిపడ్డారు. చేవెళ్ల కు రెండు సంవత్సరాల క్రితమే వంద పడకల ఆసుపత్రి మంజూరు అయ్యి నిర్మాణానికి 17 కోట్ల 50 లక్షలు విడుదల అయ్యాయని ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. చేవెళ్ల అభివృద్ధి కొరకే పార్టీలు మారానన్న ఎమ్మెల్యే యాదయ్య వంద పడకల ఆసుపత్రి పై ఎందుకు నిర్లక్ష్యం వహించాడో తెలుపాలని కోరారు. ఎమ్మెల్యే యాదయ్య కమీషన్లపై భూముల లావాదేవీల పైన ఉన్న శ్రద్ధ కాస్తన్న చేవెళ్ల ప్రాంత ప్రజలపై ఉంటే చేవెళ్ల లో 100 పడకల ఆసుపత్రి పూర్తయ్యదని అన్నారు. వెంటనే 100 పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 100 పడకల ఆసుపత్రి 15 రోజుల్లో పనులు ప్రారంభించక పోతే చేవెళ్ల గడ్డపై ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని అన్నారు. అలాగే ఎమ్మెల్యేను నియోజకవర్గంలో ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంజర్ల ప్రకాష్, దేవర పాండు రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి చేవెళ్ల మండల అధ్యక్షులు శ్రీకాంత్, మొయినాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్, శంకర్పల్లీ మున్సిపాలిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి నవాబ్ పేట్ మండల అధ్యక్షులు చంద్రకాంత్, ఆంజనేయులు గౌడ్, ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి మొర నర్సింహ రెడ్డి చందానగర్ శ్రీనివాస్, పరమేశ్వర్ రెడ్డి, మిట్ట రంగ రెడ్డి, కుమార్ గౌడ్. జి రమేష్, కృష్ణగౌడ్ వెంకటేష్ ఓబీసీ ఉమాశంకర్ రెడ్డి, అభిలాష్ బాబు, కుంచం శ్రీనివాస్, మాధవ రెడ్డి, సురేష్ బయన్న, చేకూర్త కృష్ణ రెడ్డి, వాసుదేవ్ కన్నా, కరుణాకర్, వెంకటేష్ శ్రీధర్ , పెద్దోళ్ల కృష్ణ, పత్తి సత్యనారాయణ, కృష్ణ మోహన్, మోహన్ రెడ్డి, చీర శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి,అల్లాడ అభిశేకర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పాగా వెంకటేష్, ధనుష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సందీప్ మధుకర్ రెడ్డి, అతేలి శేఖర్ రెడ్డి, మిట్టు జయసింహ రెడ్డి, శివ, మహేందర్, సింహం రాజు, మహేష్, నాగరాజు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### - ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత
### - ఘనంగా రంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్
### - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినీలతో భారీ ర్యాలీ




**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):**మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు గురువారం చేవెళ్ల లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మమత హాజరై మాట్లాడుతూ.. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు. షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళలపై హత్యచారాలు రోజు రోజుకి పెరిగి పోతున్నాయి అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి. భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు. కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని అరికట్టడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టల్ వసతివి హాల్లో ఉన్న విద్యార్థినిలకు నేర్పించండి ప్రభుత్వాన్ని కోరారు వారికి అండగా ఉంటూనే ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్దం కాపాడుకుందాం స్కూటీల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాలలో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నిధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయీకరణ చేయడం సరికాదన్నారు. అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీ 10 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ కమిటీ ఎన్నిక జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా జిల్లా కో కన్వీనర్ అంబిక, కీర్తన, కమిటీ సభ్యులు, అమ్ములు, అక్షిత, మానస, నందిని, నవమి, మౌనిక, ప్రియా లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె వై ప్రణయ్, బి. శంకర్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు , శ్రీకాంత్, తరంగ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు, శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, సింధు, వంశీ,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శి , ఇర్ఫాన్, మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యులు యశ్వంత్, పవన్ కుమార్, విష్ణు, నవీన్, విష్ణు గుప్త, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి దేవస్థానం ప్రోగ్రాం సక్సెస్...

**సికింద్రాబాద్, నవంబర్ 20, (ప్రజా జ్యోతి ):** శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీ శివయ్య క్షేత్రం కార్తీక మాసం విశిష్ట దిపోత్సవం కూచిపూడి డాన్స్ ప్రోగ్రాం 108 మంది స్టూడెంట్స్, 108 అవార్డు, 108 నిమిషాలు ప్రోగ్రాం అంగ రంగా జరిగింది. ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాం ఘనంగా జరగడానికి సహకరించారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ శ్రీధర్ నాని మాట్లాడుతూ.. మా అమ్మ సముద్రల పరిమళ మేలు ఎప్పుడు మరిచిపోను అని, అమ్మ నా వెంట ఉన్నంత రోజులు ఇంకా మంచి ప్రోగ్రామ్లు చేపడుతు ఉంటా అన్నారు. నా ప్రోగ్రాం వచ్చిన కళాకారులకు నా వంతు కృషి చేస్తానని, నేను హెల్ప్ చేయడానికి ముందు ఉంటా ఎంతో మంది కళాకారులు టాలెంట్ ఉండి వెనుకబడి దారి వెతుక్కుంటూ అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. వారికి తప్పకుండా నా తరుపున ఏదో ఒకటి అవకాశం కల్పించడం జరుగుతోంది అన్నారు. అనంతరం చీఫ్ గెస్ట్ సముద్రాల పరిమిల మాట్లాడుతూ.. శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఫౌ%శీ%డర్, చైర్మన్ శ్రీధర్ నాని చాలా గొప్ప ప్రోగ్రామ్ చేసారని, ఇలాంటి ప్రోగ్రాములు చేయాలంటే చాలా ధైర్యం ఉండాలని, శ్రీధర్ నాని ఎంతో కష్టపడి ప్రోగ్రాంను ఈ స్థాయికి తెచ్చారని తెలిపారు. ప్రోగ్రాం కి వచ్చిన కళాకారులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కళాకారుల తల్లిదండ్రులలో చాలా ఆనందం కనిపించిందని తెలిపారు. త్వరలో జరగనున్న కాశి ప్రోగ్రాం జరగనుంది. కావున ఆసక్తి ఉన్నవారు వెంటనే స్పందించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి అని శ్రీధర్ నాని సూచించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలయ ఈఓ బాపిరెడ్డి, టీవీ అశోక్ కుమార్, సముద్రల పరిమళ, సీనియర్ జర్నలిస్టు యార గణేష్, డాక్టర్ రాజేంద్ర, కూచిపూడి గురువులు కళ్యాణి, నటరాజ్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాట్ ఫిష్ చేపలతో పెను ప్రమాదం

**- క్యాట్ ఫిష్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- క్యాట్ ఫిష్ పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం**
**- మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు**



**మహేశ్వరం, నవంబర్ 20, (ప్రజా జ్యోతి)** క్యాట్ ఫిష్ తో పెను ప్రమాదం ఉంటుందని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాట్ ఫిష్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. క్యాట్ ఫిష్ చేపలకు కుళ్లిపోయిన ఆహార పదార్థాలు వేస్తూ పెంచుతారని అలాగే అవి చెరువులో కుంటలో కాకుండా వాటిని చిన్నపాటి తొట్టిలలో హౌస్లలో పెంచడం జరుగుతుందని కుళ్ళిపోయిన ఆహారాలు కుళ్లిపోయిన కోళ్ల జంతువుల కళేబరాలకు సంబంధించి వేసి పెంచుతారని ఆ క్యాట్ ఫిష్ చేపలను తినడం వలన పెను ప్రమాదం ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే క్యాట్ ఫిష్ చేపల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాటి గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నరసింహారావు అన్నారు. క్యాట్ ఫిష్ చేపలను ఎక్కువగా మార్కెట్లలో ప్రధాన రహదారుల వెంట అమ్ముతు ఉంటారని దీనివల్ల తెలియని ప్రజలు కొనుక్కొని తినడం వల్ల లేని పోనీ రోగాలు వస్తాయని అందుకే ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్యాట్ ఫిష్ చేపల పై ప్రజలకు చైతన్య పరచడానికి విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వం సహకారం అందించాలని ఆరోగ్యానికి సంబంధించిన విషయాల పై ప్రభుత్వం చొరవ తీసుకొని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# యువకుడు ఆత్మహత్య



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం పరిధిలోని వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సాహెబ్ నగర్ గ్రామానికి చెందిన పారంద శ్రీకాంత్ (32) , హయత నగర్ కు చెందిన నల్గురు వ్యక్తుల దగ్గర నుండి అప్పుగా రెండు లక్షల రూపాయలు తీసుకోవడం జరిగింది. డబ్బులు ఇచ్చిన వారు చాలా ఇబ్బంది పెట్టడంతో పాటు నువ్వు పెళ్లి ఎలా చేసుకుంటావో చూస్తామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. డబ్బులు సంబంధించిన విషయంలో పెళ్ళికి ముందు డబ్బులు ఇవ్వకపోతే మీ ఇంటికి తాళాలు వేసి రోడ్డుమీద లాగుతామని ఫోన్లో బెదిరించడంతో సదరూ శ్రీకాంత్ వారి నుంచి నాకు మరణమే శరణ్యంగా మారిందని ఒక వీడియో తీసి సాహెబ్ నగర్ గ్రూపులో సెండ్ చేశాడు. ఆ వీడియోలో తల్లిదండ్రులను నన్ను క్షమించండి అని ఏడుస్తూ, నాకు చావు తప్ప వేరే మార్గం లేదు మన ఆలోచనతో నేను చనిపోతున్నాను . నాకు చావుకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని వారికి ఎన్ని సార్లు సందయించిన నా పెళ్లి అయిన తర్వాత మీ యొక్క డబ్బులు ఇవ్వాల్సిన మొత్తం అప్పుడు చెల్లిస్తానని చెప్పిన వినకపోవడంతో వారు ఇంటికొచ్చి నా విలువ తీస్తారని భయంతో పురుగుల మందు మందుల కలుపుకొని తాగాడు. హరిహర పురం కాలనీలోని కప్పలచెరువు కట్టమీద మందులో విషం కలుపుకొని తాగి అక్కడే మృతి చెందాడు. తెల్లవారుజామున వాకర్స్ స్థానికులకు సమాచారం ఇచ్చి పోలీసులకు తెలియజేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు. ఈ మేరకు మృతుడు తండ్రి నరసింహ ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వనస్థలిపురం సెక్టార్ ఎస్సై జటావత్ రవి నాయక్ తెలిపారు. మృతునికి తల్లి ఇద్దరు తమ్ముళ్లు అక్కడ ఉన్నారు. అని తెలియజేశారు

# మా భూములు మాకు కావాలి




**కేశంపేట నవంబర్ 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ జాగృతి షాద్నగర్ ఇన్చార్జ్ సీమల రమేష్ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు గురువారం కేశంపేట మండల పరిధిలోని 9 రేకుల గ్రామంలో త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల భూములు కోల్పోతున్న పేద రైతుల ను పరామర్శించేందుకు తెలంగాణ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో పర్యటించారు గ్రామంలోని పేదల రైతుల భూములు నాలుగైదు ఎకరాలు ఉన్న త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు అభివృద్ధి పేరిట పేదల భూములు హరించే విధంగా త్రిబుల్ ఆర్ రోడ్డు రోడ్డు వేయడం న్యాయం కాదని అన్నారు మూడు నాలుగు ఎకరాలు ఉన్న పేద రైతులు వ్యవసాయం చేసి జీవనం గడుపుతున్నారు అది కూడా కోల్పోతే వారి కుటుంబాల ఏమైపోతాయి అని ఆలోచించాలి అని మండిపడ్డారు భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు మళ్లీ త్రిబుల్ ఆర్ రోడ్డు సర్వే చేసి పేద రైతుల భూములు నష్టపోకుండా ప్రణాళిక బద్ధంగా చూడాలని అన్నారు లేని పక్షాన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో భూ పోరాటం చేస్తాం రైతుల భూములను నష్టపోకుండా ప్రణాళిక రూపొందించి కాపాడుకుంటాం మని అన్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో అధికారులను కలిసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి మీకు న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు పేదల భూముల పై ఎవరు కుట్రలు చేసినా సహించేది లేదని స్పష్టం చేశారు గ్రామంలో మైనార్టీ నేత ముస్తఫా వెల్లడించిన సమస్యలపై వెంటనే సమాచారం అధికారులకు తెలియజేస్తానని తెలిపారు రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ సురక్షిత జీవితం గ ఉండేలా బాధ్యత తీసుకుంటామని గుర్తు చేశారు తెలంగాణ అంటే ఉద్యమాల గడ్డ తెలంగాణ పోరు బిడ్డ హక్కుల కోసం పిడికిలి బిగించి పోరాడి తెలంగాణను సాధించుకున్నాం పేదోడికి ఒక న్యాయం పెద్దోడికొక న్యాయం అనే పరిస్థితి ఎవరు అంగీకరించరని కవిత స్పష్టం చేశారు భూమి రైతు ఆత్మగౌరవానికి ప్రతిక అని చిట్యాల ఐలమ్మ ధైర్యం పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఉన్న నిరుపేద సుబ్బయమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి 1.10 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన యార్లగడ్డ సుబ్బయమ్మ డబ్ల్యు /ఓ నాగేశ్వరరావు నిరుపేద కుటుంభం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారికీ ఎమ్మెల్యే కె. పి.వివేకానంద చికిత్స కోసం 1,10,000/-రూ ఎల్.ఓ.సి. ని సి.ఎం.ఆర్.ఎఫ్. నిధుల నుండి మంజూరు చెయ్యించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్ ను అందజేశారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ లో క్విజ్ పోటీలు



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఉప్పల్ డిపో సమీపంలో గల శ్రీ చైతన్య హై స్కూల్ తో పాటు బోడుప్పల్ బ్రాంచ్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు సామ అశోక్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి,డైరెక్టర్ సామ సాయి అభిషేక్ రెడ్డిల ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ వైద్య నిపుణుడు డాక్టర్ ప్రశాంత్ బాబు, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సహకారంతో పోటీలు నిర్వహించారు. పోటీల్లో హెల్త్, రామాయణం, రాష్ట్రాలు–రాజధానులు, యూనియన్ టెరిటరీస్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై ప్రశ్నలు సిద్ధం చేసి, విద్యార్థుల్లో సాధారణ జ్ఞానాన్ని పెంపొందించేలా కార్యక్రమం కొనసాగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, వారికి బహుమతులు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన యశోదా హాస్పిటల్స్ బృందానికి పాఠశాల అధ్యాపక వర్గానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సంపూర్ణం.. అయ్యప్ప స్వామి దర్శనం

**- శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రాంప్రసాద్ గద స్వామి**



**చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పలుగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం నుంచి శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర చేపట్టారు. ఊరెళ్ళ గ్రామానికి చెందిన రాంప్రసాద్ గద స్వావి ం అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నాలుగవసారి మాల ధారణ చేసి అయ్యప్ప స్వాములకు అల్పాహారం వస్త్రాలు అందజేత వాటర్ బాటిల్స్ అందజేస్తూ తమ పాదయాత్రను కొనసాగించారు. గదస్వామి జోగులాంబ అమ్మవారు తిరుపతి వెంకటేశ్వర స్వామి ఒంటి మిట్ట దేవాలయం కాణిపాకం అరుణాచలం శ్రీరంగం దేవాలయాలను సందర్శించి బుధ వారం శబరిమలై సన్నిధికి చేరుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యప్ప స్వామి కృపతోనే మహా పాదయాత్ర చేశామన్నారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాం క్షించారు. ఎలాంటి అవంతరాలు లేకుండా అయ్యప్ప స్వామి కృపతో పాదయాత్రను విజయవంతంగా చేశామని పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ స్వామివారి ఆశీస్సులు వారిపై ఉండాలని వారు కోరారు.

## వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగులు కల్పించాలి



**బషీరాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి** వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగులు కల్పించాలని, 2020 సంవత్సరంలో గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది అట్టి హామీలను అమలు చేయాలని బషీరాబాద్ మండల వీఆర్ఏల జేఏసీ కమిటీ తరపునుంచి గురువారం రోజు బషీరాబాద్ తశీల్దార్ షాహిద్ బేగంకు ప్రభుత్వానికి మా సమస్యలు విన్నవించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రాజు, శామప్ప హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం ధ్వజస్తంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవాలు



**యాలాల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో శ్రీహనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. అభిషేకం పూజ,అభిషేకం పూజలు అనంతరం మహాప్రసాదం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ నాగారం పాండు గౌడ్ రాములు,కుమ్మరి శేఖర్, భాస్కర చారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో గేదె మృతి.



**ధారూర్ నవంబర్ 20( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాసన్ పల్లి గ్రామంలో గురువారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెంది ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి అదే గ్రామానికి చెందిన పాడి రైతు పి. రాములు తండ్రి గండయ్య నాసన్ పల్లి గ్రామం మేత మేపేందుకు పొలం గట్టున వదిలేయడం జరిగింది ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి షాక్ కు గురైన గేదె మృతి చెందింది నష్టపోయిన రైతు గత పది రోజుల క్రితం గేదెను లక్ష పదివేలకు కొనుగోలు చేశారు. ఈ గేదె మృతి చెందడంతో ఉపాధి లేక రోడ్డున పడ్డాడు ప్రభుత్వం స్పందించి ఆదుకొని తగిన సాయం చేయాలని ఆయన కోరారు.

# గ్రామీణ దేవాలయాల భద్రతకు బాగస్వాములు కావడం అభినందనీయం




### రాజేంద్రనగర్ జోన్ అదనపు డీసీపీ శ్రీనివాస్, ర్చకుడు రంగరాజన్
### మండలంలోని దేవాలయాలకు సోలార్ ఆధారిత సీసీ కెమెరాల ఏర్పాటుకు యూనియన్, ఎస్బీఐ బ్యాంకులు ముందుకు

**మొయినాబాద్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి )** నగర శివారు మొయినాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాల భద్రతకు బాగస్వాములు కావడం అభినందనీయమని రాజేంద్రనగర్ జోన్ అదనపు డీసీపీ శ్రీనివాస్ రావు చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రదాన అర్చకుడు సీఎస్. రంగరాజన్లు పేర్కొన్నారు. మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో సోలార్ ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఎస్బీఐ, యూనియన్ బ్యాంకులు ముందుకు వచ్చాయి. ఇందుకు సంబందించి చెక్కులను గురువారం సాయంత్రం చిలుకూరు ఆలయం వద్ద రాజేంద్రనగర్ జోన్ అదనపు డీసీపీ శ్రీనివాస్ రావు చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్. రంగరాజన్లకు బ్యాంకు అధికారులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక భద్రత, సుస్థిర అభివృద్ధి రంగాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ద్వారా దేశవ్యాప్తంగా బ్యాంకులు-దేవాలయాలు బాగస్వామ్యానికి కొత దారి చూపుతాయని అభిప్రాయపడ్డారు. గ్రామీణ దేవాలయాల భద్రతను బలోపేతం చేయడమే కాకుండా పర్యావరణ అనుకూల పర్యవేక్షణ వ్యవస్థలను ప్రవేశపెట్టడం సీఎస్ఆర్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాల్లో సోలార్ ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇదొక అత్యవసర చర్య అని తెలిపారు. గ్రామీణ దేవాలయాల్లో విద్యుత్ సరఫరా లోపం, ధ్వంసం వంటి సమస్యల దృష్ట్యా సోలార్ ఆధారిత పర్యవేక్షణ అత్యవసరమని పేర్కొన్నారు. సోలార్ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా 24 గంటల పర్యావేక్షణ, నేర నివారణ, భక్తుల భద్రత వంటి అంశాలు బలోపేతం కావడంతో పాటు గ్రామీణ దేవాలయాల మౌళిక వసతుల్లో పర్యావరణ అనుకూల సాంకేతికతకు ప్రోత్సహం లభిస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా దేవాలయ సముదాయాల కోసం సీఎస్ఆర్ ఆధారిత సామాజిక భద్రత మోడల్గా నిలుస్తుందని వారు తెలిపారు. మండలంలోని దేవాలయాలకు 60 సోలార్ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు..... ఇందులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) 50 కెమెరాలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) 10 కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని ఇందుకు సంబందించి చెక్కులను అందజేశాయని వారు పేర్కొన్నారు. వారికి ప్రత్యేక కృత్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గో పాల కృష్ణా, ఎస్బీఐ బ్యాంకు డీజీఎం సలీల్ శుక్ల, రిజినల్ మేనేజర్ నితిన్కుమార్, సీఐ పవన కుమార్ రెడ్డి, ఎన్ఐలు నర్సింహులు, వెంకన్న, ఆలయ నిబ్బందితో పాటు బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# యాలాల పోలీస్ స్టేషన్ సందర్శించిన తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య



**యాలాల్ నవంబర్ 20 ప్రజా జ్యోతి** పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టిసారించడంతో పాటుగా వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచించారు. గురువారం ఎస్ఐతో కలిసి యాలాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...నేర విచారణను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు టెక్నాలజీని వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో నమోదు అయ్యే కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రెగ్యులర్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేయాలని ఓపెన్ డ్రింకింగ్ వంటి వాటిని నిర్మూలించాలని అన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి ఆయా శాఖల సమన్వయంతో ప్రమాదాలను నియంత్రించాలని తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నివారణతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి సరఫరా చేసే వారిపై నిఘా ఉంచాలన్నారు. యువత గంజాయి భారిన పడకుండా విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భార్య ఇద్దరు పిల్లల హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష

**- వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోర్టు గురువారం ఒక చారిత్రక తీర్పును వెలువరించింది. 2019 సంవత్సరంలో తన భార్యతో పాటు ఇద్దరు పిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడైన గురు ప్రవీణ్ కుమార్‌కు మరణశిక్ష (ఉరిశిక్ష),10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి సంచలనాత్మక తీర్పు ఇవ్వడం జరిగింది. వివరాలను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. కేసు వివరాల్లోకి వెళితే, శేరిలింగంపల్లికి చెందిన గురు ప్రవీణ్ కుమార్, చాందినిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే, చాందినికి అంతకుముందే వివాహం జరిగి ఆయాన్ బాబు అనే కుమారుడు ఉన్నాడు. అయినప్పటికీ, తమ బిడ్డేనని అంగీకరించి ఈ దంపతులు వికారాబాద్‌కు మకాం మార్చారు. వారికి ఏంజెల్ అనే పాప కూడా జన్మించింది. అయితే, భార్య చాందిని మొబైల్ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతోందనే అనుమానం గురు ప్రవీణ్ కుమార్‌కు బలంగా ఉండేది. ఇట్టి విషయంలో చాలా సార్లు గొడవలు జరిగినాయి. అయినాను మారకపోవడం తో భార్య పైన అనుమానం పెంచుకొని ఎలాగైనా భార్యను చంపాలనే ఉద్దేశం తో 04.08.2019రోజు రాత్రి పిల్లలు నిద్రించిన తర్వాత కోపంతో తన భార్య చాందినిని ఇనుప రాడ్డుతో కొట్టి చంపాడు. అనంతరం, ఆయనే ఇద్దరు పిల్లలైన ఆయాన్ (బాబు) ను రాడ్డు తో కొట్టి, ఏంజెల్(పాప)ను గొంతు పిసికి దారుణంగా హత్య చేశాడు. ముగ్గురిని హత్య చేసిన తర్వాత నిందితుడు గురు ప్రవీణ్ కుమార్ తను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని రైలు పట్టాలవైపు వెళుతున్నాడు. మార్గమధ్యలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ కనిపించగా, తాను చేసిన నేరాన్ని చెప్పి వెళ్దామని స్టేషన్‌కు వచ్చాడు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని, నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించిన తర్వాత మొదటి ఐఓ అప్పటి టౌన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు తక్షణమే క్రైమ్ నెంబర్ 247/2019, సెక్షన్ 302 ఐపీసీ క్రింద కేసు నమోదు చేశారు. అనంతరం 2వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ పి. సీతారాం , 3వ ఐఓ అప్పటి వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ ఏ. సంజీవ రావు కేసును పటిష్టంగా, లోపాలు లేకుండా దర్యాప్తు చేసి పూర్తి చేశారు. దర్యాప్తు పత్రాలు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించగా, వాదోపవాదాలు విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకొని నిందితుడు ప్రవీణ్ కుమార్‌కు ఉరిశిక్ష తో పాటు 10,000 రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి) విధిస్తూ గురువారం చారిత్రక తీర్పును ప్రకటించారు. ఈ కేసులో నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పి. సుధాకర్ రెడ్డిని, ఐఓలు: అప్పటి ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు, అప్పటి డీఎస్పీలు పి. సీతారాం, ఏ. సంజీవ రావు, ప్రస్తుత అధికారులు అయిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, బ్రీఫింగ్ ఆఫీసర్ గిరన్న, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. నరేందర్, లైసానింగ్ ఆఫీసర్ యస్. శ్రీనివాస్ (ఎస్ఐ), ) ఇ. చంద్ర శేఖర్ (ఏఎస్ఐ) లను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# వీఆర్ఏల తొలగింపుతో చిక్కుల్లో కుటుంబాలు



## బాధిత కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ

**మోమిన్ పేట్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండలంలో వీఆర్ఏల (గ్రామ ఆదాయ సహాయకులు) తొలగింపుతో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు మండల తహశీల్దార్‌కు అధికారిక వినతిపత్రం సమర్పించారు. వీఆర్ఏలు సంవత్సరాల తరబడి గ్రామాల్లో సేవ చేస్తున్నప్పటికీ, ఒక్కసారిగా విధులు నిలిపివేయడంతో వారి కుటుంబాలు ఆదాయ వనరులు కోల్పోయి తీవ్ర సమస్యల్లో చిక్కుకున్నాయని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూవారు గ్రామాల్లో 15%-%20 ఏళ్ల పాటు ప్రజలకు రేషన్ సంబంధిత సేవలు, ధృవపత్రాలు, భూసమస్యలు, ఆదాయ%-%వర్గీకరణ ధృవపత్రాలు తదితర ప్రభుత్వ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండి సహకరించామని గుర్తుచేశారు. గ్రామాల్లో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసిన వీఆర్ఏలను తొలగించడం అన్యాయం మాత్రమే కాకుండా మానవతా రీత్యా కూడా తగదని మండిపడ్డార. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వారు పేర్కొన్న అంశాలు:ఎన్నేళ్లుగా నిజాయితీగా పనిచేసిన వీఆర్ఏలను ఒక్కసారిగా తొలగించడం న్యాయసమ్మతమా? కుటుంబాలను ఆదుకునే మరో ఉద్యోగాన్ని ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం సరైనదా?గ్రామీణ ప్రజలకు దగ్గరగా సేవ చేసే వీఆర్ఏల స్థానాన్ని ఏ శాఖ భర్తీ చేస్తుంది? ప్రజలు ఎదుర్కొనే అడ్డంకులను ప్రభుత్వం ఆలోచించిందా?తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ప్రభుత్వం తెలుసా?వీఆర్ఏల ప్రత్యామ్నాయంగా వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వంలో తగిన ఉద్యోగావకాశాలను కల్పించాలని, లేకపోతే వారికి ప్రత్యేక పునరుద్ధరణ పథకం తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని కోరుతూ ప్రాధేయపడ్డారు. పిల్లల చదువు, కుటుంబ జీవనాధారం, వైద్య ఖర్చులు అన్నీ ఆగిపోయాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే మానవతా దృష్టితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ“మేము ప్రభుత్వ సేవకులమే%ౌ% కానీ ఇప్పుడు ప్రభుత్వమే మా కుటుంబాలను వదిలేసినట్లుంది. కనీసం మా పిల్లల భవిష్యత్తు కోసం, గృహ ఖర్చుల కోసం ఉద్యోగం అవసరం. ప్రభుత్వం మా వినతిని గౌరవించి వెంటనే చర్యలు తీసుకోవాలి,” అని ఆకళింపు చెందారు. వినతిపత్రం స్వీకరించిన తహశీల్దార్ సమస్యను జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. గ్రామాల్లో వీఆర్ఏల స్థానంలో కొత్త వ్యవస్థను తీసుకురావడంపై ప్రభుత్వం ఆలోచిస్తున్నా, ఇప్పటికే ఉన్న కుటుంబాల భవిష్యత్తు ఏమవుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వినతిపత్రం ద్వారా మళ్లీ డిమాండ్ చేశారు. వీఆర్ఏ కుటుంబాలు మాకు ఉద్యోగం కావాలి%ౌ% జీవనాధారం కావాలి” అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి.

# ఓటర్ లిస్ట్ సవరణకు మరోసారి అవకాశం

**- గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి**



**మోమిన్ పేట్ నవంబర్ 20 ( ప్రజా జ్యోతి )** వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ లిస్ట్‌లో ఉన్న తప్పులను సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. ఈ ప్రక్రియను గ్రామస్థాయిలో మరింత సులభతరం చేయడానికి గ్రామపంచాయితీ కార్యాలయంలోనే సవరణ సేవలను అందుబాటులో ఉంచినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి తెలిపారు. గ్రామాల్లో చాలా మంది ఓటర్ల పేర్లు తప్పుగా నమోదు కావడం, తప్పుడు హౌస్ నంబర్లు, చిరునామా పొరపాట్లు, తల్లిదండ్రుల పేర్లలో తప్పులు, ఫోటో పొరపాట్లు వంటి సమస్యలు తరచుగా ఎదురవుతున్న నేపథ్యంలో, ఈసారి ప్రతి గ్రామస్థుడికి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కార్యదర్శి రవి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫారమ్-6, 7, 8 లభ్యంగా ఉంటాయి అని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు, పేర్ల తొలగింపు, సవరణలకు పూర్తిస్థాయి సహాయం అందిస్తామన్నారుఅవసరమైన పత్రాలు (ఆధార్, రేషన్ కార్డు, చిరునామా రుజువు, జనన పత్రం మొదలైనవి) ఎలా సమర్పించాలో వివరాలు తెలిపారు. ప్రతి గ్రామ ప్రజానీకం తమ పేర్లు, వివరాలు ఓటర్ లిస్ట్‌లో సరిగా ఉన్నాయో లేదో తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించారుఈ అవకాశం చాలా ముఖ్యమైనది ఒక్కోసారి చిన్న తప్పు కారణంగా ఓటు వేసే హక్కు కోల్పోయే పరిస్థితి వస్తుంది అన్నారు. కాబట్టి ప్రతి ఓటరు తప్పకుండా సవరణ చేసుకోవాలి” అని కార్యదర్శి రవి స్పష్టం చేశారు. ఓటర్ లిస్ట్‌లో పేర్లు లేకపోవడం లేదా తప్పులు ఉండటం ఎన్నికల సమయంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, ఈసారి గ్రామ పంచాయతీ వద్దే సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు పెద్ద సౌకర్యమని గ్రామస్థులు అభినందిస్తున్నారు. కార్యదర్శి రవి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ“గ్రామంలోని ప్రతి ఒక్కరూ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను ధృవీకరించాలి. ఎవరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే సవరణ చేయించుకోవాలి” అని సూచించారు. ఈ సేవలు పంచాయతీ కార్యాలయంలో ప్రతిరోజూ అందుబాటులో ఉండనున్నాయని తెలిపి, గ్రామ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ఈనెల 24న ముఖ్యమంత్రి కొడంగల్ రాక:

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయుచున్న ముఖ్యమంత్రి:**



**కోడంగల్ నవంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 24 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు కొడంగల్ కు విచ్చేయుచున సందర్భంగాకొడంగల్ మున్సిపల్ పరిధిలో గల ఎంకే పల్లిగ్రామ శివారు నందు గల రెండు ఎకరాల భూమిలో అక్షయ పాత్ర కిచెన్ షెడ్ భూమి పూజ కోసం సస్థలం మరియు మ్యాపును జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ల తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. గురువారం సాయంత్రం కొడంగల్ శివారులో గల ఎన్కెపల్లిలో రెండు ఎకరాలలో అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్ షెడ్ భూమి పూజ చేయనున్న సందర్భంగా స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారు లతో చర్చించి ఇట్టి స్థలానికి సంబంధించిన మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హకీంపేట్ శివారు నందు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ హర్షి చౌదరి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ రాంబాబు, అక్షయపాత్ర ఫౌండేషన్ చైతన్య శరత్ తదితర అధికారులు పాల్గొన్నారు.